తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు. 300 గెలుచుకున్న రచన

# గోదారి తో ముంగిలు

## 'విపంచి'

"రెండిడ్లీ ఇచ్చి, అల్లం దట్టించి పెసరట్టు ఒకటేయరా" లచ్చయ్యతో అని పూకపొయ్యి దగ్గర కూలబడ్డాడు పెద్దింటయ్య.

పాత ఇనుప వూసతో వూకని మరింతగా నిప్పుల్లోకి నెడుతున్నాడు హోటల్ కుర్రాడు. ఎర్రెర్రని నిప్పులు తెల్లని బూడిదగా మారిపోతూ వెచ్చదనాన్ని యిస్తున్నాయి.

మహాశివరాత్రి యింకా వెళ్ళకపోవడంతో ఉదయాలు చలిచలిగానే వుంటున్నాయి. ఆ చలిని పోగొట్టుకుందామనే పెద్దింటయ్య పొయ్యికి అంత దగ్గరగా కూర్చున్నది!


రొంటిన దోపుకున్న గరపాకు తీసి, చుట్ట చుట్టడం ప్రారంభించాడు. ఇడ్లీ యింకా వాయి వుడుకుతుంది. తీసేటప్పటికి కాలం పట్టక మానదు! ఈ లోపల ఓ చుట్టపీక కాల్చుకోకపోతే అదోలా వుంటుంది పెద్దింటయ్యకి.




హోటల్ బల్లల మీద కూర్చున్నవాళ్ళు మాట్లాడుకుంటున్నారు.

"దీనమ్మ ... ఏం సేద్యమో గాని సర్దా తీరిపోతుంది. మొన్న వరదలకి పోయిందేదో పోయింది. దాళ్వా అయినా మిగలక పోద్దా అనుకున్నా - ఒకేపు సేనుకి తెగులట్టిందే అనేదుస్తుంటే, దానికి తోడు నిన్నా మొన్నా ఈ మాయదారి వానొకటి. దరిద్రపు ముసురు- దాళ్వాకి దెబ్బకాదూ? ఏటో, ఈ ఏడంతా యిలాగే ఏడు స్తుంది" నిట్టూర్చాడు ఒకతను.

రెండో అతను అన్నాడు "ఈ అక్షయ నామ సంవత్సరమే అంతంట. కొత్త ఉగాది రానీ - దశ



## స్వపరిచయం

ఒక మంచి కథ అంత సులభంగా ఏమీ సృష్టించబడదు. జీవితాలతో పరిచయం, జీవితపు నిజాల్ని గుర్తించగల సునిశిత పరిశీలన, ఆ అనుభూతిని సరియైన అక్షరాల్లోకి మార్చగలిగే శక్తి, పాఠకులకి నచ్చేలా చెప్పి పంచుకొందామన్న సిన్సియారిటీ–ఇవన్నీ వున్నా రచయిత ఒక్కడూ ఏమీ చేయలేడు. ఆ తపనని గుర్తించి పాఠకులకి అందజేసే పత్రిక ఎంత ముఖ్యమో దానిని ఆస్వాదించగలిగే అభిరుచివున్న పాఠకులు కూడా అంతే ముఖ్యం. మంచి కథలందిద్దామని 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ఈ పోటీలో నా కథకి భాగమిచ్చినందుకు ఓ వైపు సంతోషంగా వున్నా, మరోవైపు భయంగా వుంది–బహుమతి అందుకొనేందుకు తగిన కథ వ్రాయగలిగానా, లేదా అని. తుది న్యాయ నిర్ణేతలు పాఠకులే!

నా ఇరవై ఏళ్ళ జీవితంలో నేను పోగొట్టుకున్న అతి పెద్ద సంపద మా అమ్మా, అన్నయ్యా. సంపాదించుకున్నది నా కన్నీళ్ళని, చిరునవ్వుల్ని ఒకేలా పంచుకొనే ఆత్మీయ మిత్రుల్ని. నా క్కావల్సినంత స్వేచ్ఛనిచ్చి, సాహిత్యాభిరుచికి కారకుడై, నాకు మంచి స్నేహితుడిగా మసలుతూ, నాకోసమే బ్రతుకుతున్న నాన్నని, మరో తల్లిలా పెంచి పెద్దజేసిన పెద్దమ్మని ఎప్పుడు విశ్రాంతినిచ్చి సుఖపెట్టగలనా అని ఎదురు చూస్తున్నా!

పోటీకి లాస్ట్ డేట్ దగ్గరపడింది, కథ రాసి పంపిస్తున్నావా, లేదా? అని పీకలమీద కూర్చుని మరీ నాచేత ఈ కథ వ్రాయించిన మా పివియల్‌కి, ఏసుకి థాంక్స్!

ఈ నెలాఖరుకి ఫైనల్ బికాం పరీక్షలు వ్రాయబోతున్నాను. వయసు–ఇరవై ఒకటి వచ్చింది.

అందరికీ ఉగాది శుభాకాంక్షలు చెప్పకొనే అవకాశం దొరికినందుకు ఆనందిస్తూ, వసంతాగమనానికి మీతోబాటు స్వాగతం చెబుతున్నా.

—'విపంచి'

తిరగబడుతుందేమో చూద్దాం! పంచాంగం పంతులుగార్ని ఏటి ఫలాలు అడగాల'' అని ఇంకా ఉగాది ఎన్ని రోజులుందని లెక్క కట్టాడు. శివరాత్రి వెళ్ళిన మాసానికి గాని ఉగాది రాదు. అదే చెప్పాడు. చెప్పటమే కాక నిన్నా మొన్నటి వాన శివరాత్రి ముసురని కూడా అన్నాడు.

పెద్దింటయ్యకి ఇట్లీ వచ్చింది. ముక్క తుంపి పచ్చడద్దుకొని, నోట్లో పెట్టుకున్నాడు.

''శివరాత్రి ముసురో, అంతర్వేది ముసురో గాని – వ్యవసాయం చేసుకోవడం కన్నా సన్యాసం పుచ్చేసుకోవడం మంచిదిలా వుంది''అన్నాడు మొరటుతను విసుగ్గా.''రెక్కల కష్టం తప్ప, ఒక్క పైసా అయినా లెక్క కన్పడితే కదా – దేనికదే వెళ్ళిపోతుంది సరిపెట్టేస్తూ.''

పెద్దింటయ్య మధ్యలో మాట కలుపుతూ అన్నాడు ''అదేటి సత్తెంగారూ — అలా అంటారు? సేద్యమన్నాక ఓ ఏడు జారిపడతాం, మరుసటేడు పరిగెడతాం. మీలాంటోళ్ళంతరూ ఇలా అనుకుని పొలం పన్లు మానేస్తే, జనానికి ఒక్క వడ్ల గింజా దొరకదు. ఆకలితో మాడి చావాల!''

ఆ సత్యం అనే అతను చెప్పాడు ''సర్లేగానొరే పెద్దింటయ్యా, శివరాత్రికి పట్టిసీమ తీర్థంలో కొట్టెయ్యకూడదా? మిగిలిందంటే బ్రమ్మాండంగా మిగిలిపోతావు మరి. నవమి వెళ్ళాక నీ కూతురికి లగ్గం కూడా పెట్టేసుకోవచ్చు.''

గుండెల్లో మరిన్ని బొగ్గులేపి, మంటని పెంచి నట్లయ్యింది పెద్దింటయ్యకి. అతనికి సొంతానికి సెంటు భూమైనా లేదు — పోతురాజు గుడి దగ్గరున్న రెండు గదుల గుడిసె తప్ప. అందులోనే అతను కాపురముంటుంది.

చదువా – ఒక్క అక్షరమ్ముక్క రాదు. చిన్నప్పుడు బళ్ళోకెళ్తానని సర్దాపడితే, వాళ్ళ అయ్య గొడ్లు కాయటానికి నాయుడిగారింట్లో కుదిర్చాడు. కాళ్ళూ, చేతుల్నే నమ్ముకున్నాడు అప్పట్నుంచి పెద్దింటయ్య.

సీజను బట్టి అతను చేసే పన్లు మారిపోతుంటాయి. పని వున్నన్నాళ్ళూ కోతలు, పూడ్పులు, కలుపు తీతలకి వెళ్తాడు – లేదా లారీ ఎక్కి కూలీకి పోతాడు. వచ్చే డబ్బు లెప్పుడూ బొటాబొటే! అంతేకాక కొంచెం చుక్కేసుకొనే అలవాటు – వున్న ఖర్చులకి తోడుగా.

ఇప్పుడు తీర్థంలో కొట్టెయ్యడమంటే మాటలా? వెయ్యో, రెండు వేలో రొక్కం దొరికితేగానీ సాధ్యం కాదు. ఉన్నపాటున అంత డబ్బెలా దొరుకుతుంది? తాకట్టుపెట్టి తెచ్చుకోవడానికి, తన పెళ్ళాం దగ్గర గ్రాము బంగారం సంగతి దేవుడెరుగు, కనీసం 'ఆప్టింగ్' బంగారం కూడా లేదు.

కొంచెం తెలివితేటలుండాలేగాని తీర్థంలో అడ్డంగా మిగిలిపోవచ్చు. ఒక్క అరటిపళ్ళ గెలమీదే బోల్డెంత సంపాదించొచ్చు. భక్తులు సమర్పించిన పళ్ళు చాటుగా మళ్ళీ మార్కెట్లోకి తీసుకొచ్చి అయినకాడికి అమ్మేస్తారు కొంతమంది పూజార్లు. అదే మళ్ళీ భక్తులకి అమ్మేస్తారు కొట్లోళ్ళు. ఒకే గెల వందసార్లు అమ్మొచ్చంటే అతిశయోక్తి ఏమీ కాదు.

డబ్బు సంపాదించాడా – కూతురి పెళ్ళి చెయ్యొచ్చు, ఒకటి రెండు మాసాలు ఏదో జరుగుతుంది కడుపులో చల్ల కదలకుండా.

అంతా బాగానే వుందికాని పెట్టుబడేది – ప్రశ్న ఎదుట నిలబడి వెక్కిరించింది పెద్దింటయ్యని. మాట నమ్మకం మీద ఇచ్చేవాళ్ళంటే – అసలే వరదలకి చితికిపోయి వున్నారు చాలామంది రైతులు. మిగిలిన డబ్బున్నవాళ్ళంతా మండల ఎన్నికల మీద పడ్డారు. ఇప్పుడు తనలాంటి మామూలోణ్ణి పట్టించుకుని అప్పిస్తారా?

అప్పివ్వరన్న సంగతి ఎవరూ చెప్పక్కర్లేదు. జీవితం ఎప్పుడో చెప్పేసింది పెద్దింటయ్యకి కొన్ని నిజాల్ని.

''డబ్బని డబ్బు ...'' అని కొన్ని పచ్చిబూతులు తిట్టుకున్నాడు పెద్దింటయ్య. బొత్తిగా డబ్బుమయమైపోతున్నాయి బతుకులన్నీ. కొంచెం కమ్మగా తినాలన్నా, తిరగాలన్నా డబ్బే – దానికోసం వెంపర్లాడటమే సరిపోతుంది మొత్తం జీవితం.

ఆలోచిస్తున్నాడు ముప్పై ఎనిమిదేళ్ళ పెద్దింటయ్య.

సరిగ్గా అదే సమయానికి హోటల్లోకి అడుగు పెట్టాడు నలభై ఆరేళ్ళ చిన్నయ్య. వంటికి ఒక్క


రావినూతల సువర్ణాకన్నన్ * * * * * నవల కుంభకర్ణుడు * * * * * త్వరలో ప్రారంభం

గోచీ మాత్రమే వుంది. తలకి తుండు చుట్టుకున్నాడు.

డబ్బు సంపాదించడానికి ఓ మార్గం అంత తొందర్లో కన్పడుతుందని కల కూడా వచ్చి వుండదు పెద్దింటయ్యకి.

ఇంతకీ ఆ మార్గం —

*　　　*　　　*

గోదారి మంచి దుడుకు మీద పారుతుంది - అచ్చం ఓ ఇరవయ్యేళ్ళ కుర్రాడి కుండే దుడుకుతనం, పరుగుని మించిన వేగాన్ని పుణికిపుచ్చుకున్నట్లుగా.

రెండు రోజులబాటు ఒకే పట్టున వాన కురవడంతో గోదావరి నీటి రంగు కొంచెం మారింది. గోదారి అలలు వాన నీటి బురదని మోసుకెళ్తున్నాయి. గాలి గోదారిని తాకీ తాకనట్టు తాకుతూ భలే చప్పుడు చేస్తుంది. ఒడ్డు మరీ మురికిగా, బురదగా వుంది.

ఏమైనా చాలా పెద్ద వాన! చాలా మంది జడిసిచచ్చారు - మళ్ళీ మరో వరద ముంచుకొస్తుందేమోనని. వరద రాకపోయినా గోదారి నీటి మట్టం బాగా పెరిగిపోయింది. ఒక చూపు చూసేసింది.

పెద్దింటయ్య ఒడ్డున నిలబడి, గోదారిని చూశాడు తేరిపారా. సూరీడు అప్పటికే పుట్టేసి వున్నాడు ఆకాశంలో. కొంచెం తెరిపిచ్చినట్లన్పించినా, మళ్ళీ ఈశాన్యం వేపు నుంచి మబ్బేసుకుంటూ వస్తూంది ఆకాశం.

గోదారి ఎవరూ పట్టుకోలేని వేగంతో పరుగులు తీస్తుంది. ఆ వేగంలో ప్రవాహానికి ఎదురీది వెళ్ళడమంటే పాడె ఎక్కడంతో సమానం!

అయినా తెగించ దల్చుకున్నాడు పెద్దింటయ్య. ప్రాణం మీది తీపిని కూడా తగ్గించగలిగే శక్తి ఈ లోకంలో ఒక్క డబ్బుకే వుంది!

గోదావరి ఒడ్డుకి ఆనుకుని వుంటుంటాయి కొన్ని టింబర్ డిపోలు — ఏ మాత్రం వేగం పెరిగినా ప్రవాహం ఒడ్డుని కోసుకుంటూ మరీ పారడం మామూలే! ఆ విసురుకి టింబర్ డిపోలో కొట్టి వుంచిన కలప దుంగలు కొన్ని వాలుకి కొట్టుకొచ్చేస్తుంటాయి. దుంగలు అలలపైతేలుతూ కార్తీక దీపాల్లా వెళ్ళిపోతుంటాయి ఎక్కడికో మరీ.

కొంచెం గుండె తెంపరి ఎవడైనా వుంటే ఆ దుంగలకి తాడు కట్టి ఒడ్డుకి చేర్చి అమ్ముకోవడం అంతకన్నా మామూలే!

ఆ ప్రయత్నం మీదే అక్కడికొచ్చాడు పెద్దింటయ్య.

చిన్నయ్య హోటల్లో కొచ్చి టిఫిన్ చెప్పి, గొణుక్కుంటుంటే విన్నాడు పెద్దింటయ్య ఆ విషయాన్ని. "ఈ విసురుకి గోదారి తల్లి ఏదో ఓ కలప అట్టుకు రాకపోతుందా? తల్లీ - నువ్వే దయ




పహించాలా —"

పెద్దింటయ్య మరోమారు దిక్కులు చూశాడు. అవసరాని కొచ్చిన వాళ్ళు గట్టు కావలి వైపు కొండలో వున్నారు. ఒకరిద్దరు ఆడాళ్ళు బిందెల్లో గోదావరి నింపుకుని తీసుకెళ్తున్నారు. ఊళ్ళోకి పంపులొచ్చి వున్నా, ఓ బిందెడు నీళ్ళు గోదారి కొచ్చి తీసుకెళ్ళడం కొంతమంది ఆడవాళ్ళ అలవాటు!

ఊపిరి పీల్చి వదులుతూ, దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు పెద్దింటయ్య. సరిగ్గా అప్పుడే అలలు కదిలిన చప్పుడయ్యింది. గోదారిలో దూకాడు చిన్నయ్య పొట్టకి దోనె కట్టుకుని. అదే ఆ శబ్దం ...

పెద్దింటయ్య మరి క్షణం ఆలస్యం చెయ్యలేదు. దూరంగా గోదాట్లో ఏదో దుంగ కన్పడుతుంది — దాన్ని చిన్నయ్య కన్నా ముందుగా తనే చిక్కించుకోవాలి! దూకాడు - ప్రవాహం మరీ వేగంగా వుంది. పొట్టకి దోనె వుంది కాబట్టే సరిపోయింది కాని లేకపోతే ఈదడం చాలా కష్టమై వుండును!

కాళ్ళా చేతుల్ని తెడ్లలా ఉపయోగిస్తూ ముందుకెళ్తున్నాడు పెద్దింటయ్య. పొట్టకి కట్టుకున్న దోనె బాలెన్స్ చేస్తూంది శరీరాన్ని - నీటిపై తేలియాడేలా చేస్తూ.

చిన్నయ్య మట్టగడిసలా తుళ్ళి తుళ్ళి పడుతూ ముందుకెళ్ళిపోతున్నాడు. ఉక్రోషంలాంటి కసి పుట్టుకొచ్చింది పెద్దింటయ్యకి. అతని కళ్ళముందు నోట్లు ప్రాణం పోసుకుని, నాట్యం చేస్తున్నాయి. తపతపమని కాళ్ళా, చేతులు కొడుతున్నాడు. గోదారి తాకీ తాకనట్లు తడిపేస్తూ పయనిస్తూంది ముందుకి.

చిన్నయ్య చూశాడు పెద్దింటయ్యని. తనతో దుంగల కోసం మరొకడు పోటీ పడుతున్నాడన్న భావన రాగానే మొదటి క్షణం ఈర్ష్య, కోపం లాంటివి దన్పించినా, రెండో క్షణం అతనిలో ఉత్సాహం రెట్టింపయ్యింది. తనే ముందు సంపాదించాలి! చిన్నయ్యకి కూడా డబ్బు బాగా అవసరం!

ఇంతలో కళ్ళకి కన్పడిన దుంగ దగ్గరకాజొచ్చింది. అదేమి కలపో గుర్తుపట్టగానే ఇద్దరికీ వెర్రి సంతోషం కలిగింది.

గంధపు దుంగ! మరి గంధపు దుంగలంటే అట్లాంటి, ఇట్లాంటి రేటు పలకదు - వచ్చే దార్లో వక్కతోక తొక్కి వుంటాడు తను. దానికి మంచి గిరాకీ వుంది బజార్లో - పైగా లావుపాటి దుంగ!

పెద్దింటయ్య, చిన్నయ్య ... ఇద్దరూ పోటీపడి ఈదుతున్నారు. డబ్బు గంధపు దుంగలో దాక్కున్నట్లన్పించసాగింది.

సరిగా ఒకరి వెనక ఒకరున్నారు. చిన్నయ్య కాళ్ళతో నీళ్ళని కొడుతుంటే సరిగ్గా పెద్దింటయ్య కళ్ళల్లో వచ్చి పడుతున్నాయి చిమ్మి.

రెండు చేతులతో చిన్నయ్య కాళ్ళు పట్టుకొని గోదాట్లో ముంచేసి మరీ దుంగ తీసుకొందామన్నంత ద్వేషం వుందా క్షణాన పెద్దింటయ్యలో.

గుండెల్లో దమ్ము అయిపోయింది. కొంచెం ఆయాసంగా వుంది. రొప్పు వస్తుంది —

గంధపు దుంగ దగ్గరపడింది.

గోదావరి అలల విసురు పక్కకి నెట్టేస్తూంది శరీరాల్ని. మరీ గోదారి మధ్యని కూడా దాటి వచ్చేశారు.

కుర్రాడిగా వున్నప్పుడు అవతలి తీరానికి ఈదుకుంటూ వెళ్ళిపోయిన రోజులున్నాయి. కాని యిప్పుడు వయసు దాటేసింది కుర్రతనాన్ని.

గంధపు దుంగ వాలుకి వెళ్ళిపోతూంది.

పెద్దింటయ్య పోటీ పడ్డాడు — చిన్నయ్య పక్కకొచ్చేశాడు. ఇద్దరూ యించుమించు సమానంగా వున్నారు. మొలకి చుట్టుకున్న తాడు కోసం ఒక చేత్తో ఈదుతూ, రెండవ చేత్తో తడుముకోసాగారిద్దరూ. దుంగ దగ్గరకెళ్ళగానే చిన్న దుంగ అయితే తాడు కట్టుకుని లాక్కుపోతారు.

ఎవరు ముందు చిక్కించుకోగలరన్న తొందర్లో వాళ్ళా విషయాన్ని గమనించలేదు. అంత పెద్ద దుంగకి తాడు కట్టడం కష్టం! ఒక చేత్తో నెట్టుకుంటూ తీసుకుపోవాలి—

ఈ చిన్న విషయాన్ని గుర్తించింది ముందు పెద్దింటయ్యే!

తాడు తీసే ప్రయత్నం మానేసి, గోదారి లంకలేవన్నా దగ్గర్లో వున్నాయేమో చూశాడు. కన్పడుతూంది లంక. అక్కడికి దుంగని లాక్కెళ్ళిపోగలిగితే చాలు - తర్వాత దాన్ని ఒడ్డుకి తీసుకురావడానికి వేరే మార్గాలున్నాయి.

ప్రవాహపు వాలులో వున్నాడు చిన్నయ్య. మొలలో పెట్టుకున్న తాడు తీయబోయి, పొట్టకి చుట్టుకున్న దోనె తాలూకు తాడు విప్పేశాడు. అంతే ... బాలెన్స్ ఒక్కసారిగా తప్పేసింది! అసలే

గోదావరి రెచ్చిపోయి వుందక్కడ. దోనె చిన్నయ్య నుంచి విడిపోయి వెళ్ళిపోయింది. హఠాత్తుగా చిన్నయ్య శరీర భాగం నీళ్ళల్లోకి వెళ్ళిపోయింది. ఒక్క క్షణం కంగారుపడి, అతను ఈదటాన్ని నిలుపుచేశాడు. ప్రవాహం విసురుగా వచ్చి అరచేత్తో చరిచినట్లుగా పక్కకి నెట్టింది చిన్నయ్యని. కుది పేసినట్లయ్యింది. అప్రయత్నంగానే నోరు తెరిచాడు. నీళ్ళు లోపలికి వెళ్ళిపోయాయి. చప్పున అడుక్కి వెళ్ళిపోయాడు. మధ్య భాగంలో గోదావరి లోతు మరీ ఎక్కువ! మరీ గజ ఈతగాడేం కాదు చిన్నయ్య.

తన పక్కనున్న ప్రత్యర్థి మునిగిపోతుండడం చూడనే చూశాడు పెద్దింటయ్య. ఒక్క క్షణం నివ్వెరపాటు కలిగింది - పోటీదారు చివరి క్షణంలో పోటీ నుంచి తప్పుకొంటున్నాడు - పోటీ నుంచే కాదు, బహుశా లోకం నుంచే.

చిన్నయ్య మునిగిపోతూ పోతూ వున్నాడు. ఇటు వైపు చూస్తే దుంగకి తను మరీ దగ్గరయ్యాడు. గంధపు దుంగ తనదే - డబ్బులు తనవే! శివరాత్రి కొట్టు ... కూతురి పెళ్ళి ... అన్నీ మెదులుతున్నాయి.

అంతలోనే అన్పించింది పెద్దింటయ్యకి - నిక్షేపం లాంటి మనిషి ప్రాణాలు ఓ పక్కన పోతుంటే డబ్బులా? చిన్నయ్య కుటుంబం

## 'రమణస్థాన్' గురించిన అభ్యర్థన

సంఘ సంస్కర్త, ప్రేమమూర్తి, స్త్రీ విమోచనావాది, సంచలన సాహిత్య చక్రవర్తి, చలం, తన చివరి 30 యేళ్ళు గడిపిన తిరువణ్ణామలైలోని శ్రీ రమణస్థాన్ అమ్మకానికి వచ్చింది. ఎంత మందికో ఆశ్రయమిచ్చి కరుణ ప్రేమలు కురిపించి ఈశ్వరాశీర్వాదాలు అందరికీ పంచిన ఆ చారిత్రాత్మకమైన ఇంటిని చలం స్మారక చిహ్నంగా ఆయన ఆశయాలతో అందరి కోసం మీ అందరి సహకారంతో ఒక సేవా సదన్నుగా నిలబెట్టాలని వేకప్ సంస్థ ఆశపడుతోంది. చలం మిత్రులు, అభిమానులు, శ్రీ రమణస్థానతో అనుబంధీకులు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు ఇవ్వడం ద్వారా ఈ మహత్ కార్యాన్ని నెరవేర్చవలసినదిగా వేకప్ సంస్థ ప్రతికాముఖంగా అభ్యర్థిస్తోంది.

వివరాలకు:
వై. నర్తకి, ప్రెసిడెంట్, వేకప్, సొసైటీ కాలనీ, మదనపల్లె, 517 327ను సంప్రదించవచ్చు.

గుర్తుకొచ్చింది. — అంతా చిన్నయ్య రెక్కల మీద ఆధారపడ్డవాళ్ళే! పనిచేసి, తిండి పెట్టగలిగే ఆ చేతులు నిస్సహాయంగా మునిగిపోతున్నాయి.

ఇంకా గుండెలో దమ్మేకాక పక్కవాడి పట్ల కాస్త ఆపేక్ష అనేది వుంది. తను ఒడ్డుకి ఏదో ఒక్క దాన్ని మాత్రమే తీసుకెళ్ళగలడు - అయితే అది చిన్నయ్యా? దుంగ రూపంలో వున్న డబ్బా?

ఆశ లాగేస్తూంది దుంగవైపు చేతుల్ని. మరో పక్క తోటి మనిషి అన్న అభిమానం —

క్షణంలో గోదారికి ఎన్ని అలలుంటాయో, అన్ని ఆలోచన్లు ఏర్పడ్డాయి పెద్దింటయ్యలో.

'పాడు డబ్బు - పోతే పోనీ! ఈ ఏడు కాపోతే వచ్చే ఏడే కూతురి పెళ్ళి - కొట్టూ అంతే! కాని వచ్చే ఏడు చిన్నయ్య ప్రాణాలు తను తీసుకురాలేడు ఇప్పుడొదిలేస్తే - వాడు పోటే అయితే అవనీ! ఆ పోటీ మనిషి శవం మీది వ్యాపారం కాకూడదు' అని అనుకున్నాడు పెద్దింటయ్య.

అంతే - మునిగిపోతున్న చిన్నయ్యను పైకి లాగి భుజంపై వేసుకొని లంకవైపు ఈదుకుపోతున్నాడు పెద్దింటయ్య.

మనసేదో పూర్తిగా తృప్తి పడినట్లయ్యింది.

లంక దగ్గరపడుతూంది.

ఒడ్డుకి చేర్చి పొట్ట నొక్కి నీళ్ళు బయటికి రప్పిస్తే చిన్నయ్య బతికిపోతాడు.

గంధపు దుంగ ప్రవాహపు పల్లంవైపు వెళ్ళిపోతుంది. మనిషిలోని స్వార్థపరత్వంలా ఆ గంధపు దుంగని ఆనుకొని వున్న తాచుపాము అసహనంగా మెలికలు తిరిగింది - ఇందాక అతను దుంగ మీద చెయ్యేస్తే కాటేద్దామని సర్దాపడింది! కానీ ఏదీ - మానవత్వాన్ని బతికించి, బతికిపోయాడతను. ●

